విద్యార్థి పుస్తకములు

భాగము 2



# సులభము

## విద్యార్థి పుస్తకములు

# 01 యేసువలె పట్టించుకోండి

పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: 4000 వేల మందికి ఆహారము పెట్టుట మత్తయి 15:29-38


## కంఠత వాక్యము

యాకోబు పత్రిక 2:15-16 " ఒక సోదరునికి గాని, సోదరికి గాని కట్టుకోడానికి బట్టలు, ఆ రోజు తినడానికి భోజనం అవసరం అయితే, 16మీలో ఒకడు అలాటి వారితో, “శాంతిగా వెళ్ళు, వెచ్చగా ఉండు, తృప్తిగా తిను” అని చెబితే ఏం ప్రయోజనం?"



## ఇంటి పని

అవసరతలో ఉన్నటువంటి మీ స్కూలు ఫ్రెండునైనా లేక మీ పొరుగు వ్యక్తినైనా ఎన్నుకోండి. ఒకవేళ మీకు ఏమి చేయాలనీ తెలియకపోతే, మీ ఫ్రెండు కొరకు మరియు వారి ఇంటివారందరికీ సరిపడా పళ్ళనైనా, తినడానికి ఏదైనా తీసుకురావడానికి మీ తల్లిదండ్రుల సహాయమును తీసుకోండి. ఇంకా ఎక్కువ పంచడానికి మీ వద్ద అదనంగా ఆహారాన్ని ఎక్కువగా పెట్టుకొని వెళ్ళండి. మీ స్కూలులో నేలను ఊడ్చి, తుడిచే వ్యక్తిపట్ల కూడా మీరు ఏదైనా సహాయము చేయవచ్చని కూడా జ్ఞాపకం చేసుకొనండి.




చిత్రముకు రంగులు నింపండి

# 02 అందరికి అందుబాటులో ఉండండి


పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: బావి వద్ద స్త్రీ
యోహాను 4:4-15

చిత్రముకు రంగులు నింపండి



## ఇంటి పని

మీ స్కూలు గదిలో ఎవరైనా సమస్యతో ఉండే పాపనుగానీ లేక బాబునుగానీ, లేక వలస వచ్చిన బాబునుగానీ లేక ఇతర మతాలకు చెందిన వ్యక్తిని గానీ కలిసి మాట్లాడండి. మీరు ప్రత్యేకముగా ఉండునట్లు పక్షపాతమును చూపించవద్దు. ఉదయాన్నే తనకు శుభములు తెలియజేయండి లేక ఆ రోజంతా ఎలా గడిచిందో అడగండి. మీరు సాహసం చేసినట్లయితే, మీ ఆహారములో కొంత భాగాన్ని పంచుకోనండి, వారు ఒకవేళ వేరే విధంగా స్పందిస్తే, ఆశ్చర్యపోకండి. దీనిని వారము మధ్యములోనే చేయండి, ఆ తరువాత మీ సండే స్కూలు ఉపాధ్యాయాలతో ఏమి జరిగిందనే దానిని గూర్చి పంచుకోనండి.



## కంఠత వాక్యము

రోమా పత్రిక 12:16 "ఒకరిపట్ల ఒకరు ఏక మనసు కలిగి ఉండండి. గొప్పవాటి గురించి ఆలోచించవద్దు. దీనులతో సహవాసం చెయ్యండి. మిమ్మల్ని మీరు తెలివైన వారని అనుకోవద్దు."


03

# అన్నిటికి ఇది యోగ్యమైనదే

పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: శ్రీమంతుడైన యౌవ్వన పాలకుడు మార్కు 10:17-27

## ఇంటి పని

మీరు ఎక్కువగా విలువనిచ్చే లేక మీరు ఎక్కువగా ఇష్టపడే వస్తువునుగానీ లేక బొమ్మనుగానీ ఎన్నుకోండి (మీరు నిజంగా విలువనిస్తేనే), ఆ తరువాత ఆ వస్తువును లేక బొమ్మను లేనివారికి ఇవ్వండి. ఇలా చేయడానికి ఈ వారం మీకు కష్టమైనట్లయితే, దానిని వచ్చే వారంలో ప్రయత్నించండి. మీరు ఇలా చేసిన తరువాత, మీ సండే స్కూలులో దానిని పంచుకొనండి. ఇది ఎలా ఉంది?



చిత్రముకు రంగులు నింపండి




మార్కు 8:35 "ఎందుకంటే తన ప్రాణాన్ని దక్కించుకోవాలని చూసేవాడు దాన్ని పోగొట్టుకుంటాడు. కాని నా కోసం, సువార్త కోసం తన ప్రాణాన్ని కోల్పోయేవాడు దాన్ని దక్కించుకుంటాడు."

## కంఠత వాక్యము

# 04 యేసు ఆజ్ఞలను అనుసరించండి

పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: యేసు 10 మంది కుష్ఠు రోగులను స్వస్థపరిచాడు లూకా 17:11-19

చిత్రముకు రంగులు నింపండి



## కంఠత వాక్యము

ఫిలిప్పీ పత్రిక 4:6 "దేన్ని గూర్చీ చింతపడవద్దు. ప్రతి విషయంలోను ప్రార్థన విజ్ఞాపనలతో కృతజ్ఞతాపూర్వకంగా మీ విన్నపాలు దేవునికి తెలియజేయండి."

## ఇంటి పని

మీరు దేవునిని అడిగిన విషయాలన్నిటిని గూర్చి, మీరు ఈ వారములో పొందుకొనిన విషయాలను గూర్చి మరియు మీరు అడిగినవి పొందుకొనని విషయాలను గూర్చి ఆలోచించండి. మీ కుటుంబము కొరకు లేక మీ స్వంత జీవితము కొరకు దేవునికి కృతజ్ఞతలు చెప్పడానికి కొంత సమయాన్ని కేటాయించండి, ఆ తరువాత సండే స్కూలులో వీటిని గూర్చి మీ ఉపాధ్యాయులకు చెప్పండి.

05

# యేసువలె తగ్గించుకొని ఉండండి


పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: యేసు తన శిష్యుల పాదాలను కడిగాడు యోహాను 13:3-17



చిత్రముకు రంగులు నింపండి

## ఇంటి పని

స్కూలు వద్దగానీ లేక మీ ఇంటిలోగానీ ఎవరైనా తమకు సహాయము కావాలని మిమ్మును కోరకముందే వారికి సహాయము చేయండి. స్కూలు వద్ద మీరు ఎప్పుడూ శుభ్రపరచని గదినుండి చెత్తను ఏరి, శుభ్రము చేయండి.



## కంఠత వాక్యము

ఫిలిప్పీ పత్రిక 2:3-4
"స్వార్థంతో గానీ వృథాతిశయంతో గానీ ఏమీ చేయవద్దు. వినయమైన మనసుతో ఇతరులను మీకంటే యోగ్యులుగా ఎంచుకోండి.
4మీలో ప్రతివాడూ తన సొంత అవసరాలే కాకుండా ఇతరుల అవసరాలను కూడా పట్టించుకోవాలి."

# యేసువలె ఆసక్తి కలిగియుండండి

పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: యేసు బల్లలను విసరివేయుట మార్కు 11:15-17 (యోహాను 2:13-17)


చిత్రముకు రంగులు నింపండి





## కంఠత వాక్యము

మత్తయి 23:13
"అయ్యో, ధర్మశాస్త్ర పండితులారా, పరిసయ్యులారా, మీరు కపట వేషధారులు. మీకు శిక్ష తప్పదు. ఎందుకంటే మనుషులు పరలోకరాజ్యంలో ప్రవేశించడానికి మీరు అడ్డుగా ఉన్నారు. "




## ఇంటి పని

దేవుని కొరకు మీరు చూపించే ప్రేమకంటే ఎక్కువగా ప్రేమించేవారి పేర్లను లేక వస్తువులను పట్టిక చేయండి. బహుశ అవి (ప్రియురాలు లేక ప్రియుడు, పాఠశాల పనులు, సెల్ ఫోనులు, ఆటలు, బొమ్మలు, స్నేహితులు) దేవుని విషయమై మీకున్న ఆసక్తిని తగ్గించవచ్చును. ప్రతిదానిని ఆయన నేత్రాలతో చూచే విధంగా బోధించుటకు దేవునిని అడగండి. అంతేగాకుండా, ఈ వారం దేవునితో మాట్లాడుటకు ఎక్కువ సమయాన్ని గడపండి.

# 07 యేసు హృదయం బయలుపరచబడుట

పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: గేత్సేమనే తోట
మత్తయి 26:36-39, 47-54



## కంఠత వాక్యము

లూకా 6:27 "వింటున్న మీతో నేను చెప్పేదేమిటంటే మీ శత్రువులను ప్రేమించండి. మిమ్మల్ని ద్వేషించే వారికి మేలు చేయండి."



## ఇంటి పని

ఈ వారం ఎవరైనా అన్యాయముగా మిమ్ములను తిట్టినా, మోసగించినా, ఎదిరించినా వారితో పోట్లాట పెట్టుకోవద్దు. మౌనంగా ఉండి, వారికొరకు ప్రార్థన చేయండి మరియు దేవుడు మీకు సమాధానము ఇచ్చులాగున దేవునికి ప్రార్థన చేయండి. మీకు ఎలా అనిపించదనే విషయాన్ని మీ సండే ఉపాధ్యాయులతో చెప్పండి.

చిత్రముకు రంగులు నింపండి

# 08 అన్యాయము


పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: యేసు తీర్పు తీర్చబడుట మార్కు 14:57-65, 15:1-15

చిత్రముకు రంగులు నింపండి



## కంఠత వాక్యము

యెషయా 53:9 " అతడు చనిపోయినప్పుడు నేరస్థులతో అతన్ని సమాధి చేశారు. ధనవంతుని దగ్గర అతన్ని ఉంచారు. అతడు ఏ నేరమూ చేయలేదు. అతని నోట మోసం ఎప్పుడూ లేదు."




## ఇంటి పని

ఈ వారములో ఎవరైనా మీ మీద తప్పుగా ఆరోపణ చేస్తే, మిమ్మును మీరు రక్షించుకొనుటకు ప్రయత్నము చేయవద్దు. అతను తప్పు చేశాడని, ఆ తప్పును ఆ వ్యక్తి గుర్తించునట్లుగా దేవునికి ప్రార్థన చేయండి. ఒకవేళ ఆ వ్యక్తి తన తప్పును గుర్తెరగకపోయినట్లయితే, దేవుడే ఒక మంచి సమయములో కార్యము చేస్తాడు.

# 09 మరణములో జీవము

పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: యేసు సిలువకు వేయబడుట మత్తయి 27:27-31, 45-54




## కంఠత వాక్యము

యెషయా 53:5 " కానీ ఆయన మన తిరుగుబాటు చేష్టల వలన గాయపడ్డాడు. మన పాపాలను బట్టి ఆయన్ని నలగగొట్టడం జరిగింది. మనకు శాంతి కలిగించే శిక్ష ఆయనమీద పడింది. ఆయన పొందిన గాయాల వలన మనం బాగుపడ్డాం."


## ఇంటి పని

యేసు సిలువకు వేయబడినప్పుడు ఆయన అనుభవించిన శ్రమలను గూర్చి మరియు ఆయన మీకు ఇచ్చిన రక్షణ అనే వరమును గూర్చి మీరు తెలుసుకున్నప్పుడు మీరు ఏమనుకున్నారనే విషయాలను గూర్చి మీరు నమ్మినవారితోను లేక మీ తల్లిదండ్రులతోనూ పంచుకొనండి.

# 10 దుర్మార్గుడు రక్షించబడుట

పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: సిలువ మీద దొంగ
లూకా 23:32-33, 39-43

చిత్రముకు రంగులు నింపండి



## కంఠత వాక్యము

రోమా పత్రిక 10:11 "ఆయనలో నమ్మకం ఉంచిన వారెవరూ సిగ్గుపడరు" అని దేవుని వాక్కు చెబుతున్నది.

## ఇంటి పని

దేవుడు మీకు సహాయము చేసేందుకు ఉపయోగించుకునే వాటిని, మీరు నమ్మే వాటిని పట్టి చేయండి. వీటి విషయమై ఇతరులతో మాట్లాడండి. మీరు చేసిన పట్టిక చివరిలో, “ఆయనయందు విశ్వాసముంచు వాడెవడును సిగ్గుపడడని లేఖనము చెప్పుచున్నది” రోమా.10:11 వచనమును వ్రాసుకొనండి.

# 11 చెడు దినము శాశ్వతమైన మంచిరోజుగా మారుతుంది

పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: యేసు పునరుత్థానం
మత్తయి 27:57-61, 28:1-10, లూకా 24:36-48

చిత్రముకు రంగులు నింపండి



## ఇంటి పని

భోజనం సమయములో సంఘు సహవాసములో మీరు చేసిన పరిచర్యలో మీరు పొందిన అనుభవమును మీ కుటుంబముతో పంచుకొనండి. పంచుకోవడానికిగల కారణం ఏమిటో చెప్పండి.



## కంఠత వాక్యము

హెబ్రీ పత్రిక 11:1 " విశ్వాసం అంటే ఒక వ్యక్తి నమ్మకంగా ఎదురు చూసే వాటిని గూర్చిన నిశ్చయత. కంటికి కనిపించని వాటి ఉనికి గూర్చిన నమ్మకం."

12

# విచిత్రమైన విశ్వాసి


పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: సౌలు నమ్ముట
అపొ.కార్య 9:1-20

చిత్రముకు రంగులు నింపండి



## కంఠత వాక్యము

అపొస్తలుల కార్యములు 1:8
"అయితే పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తి పొందుతారు. కాబట్టి, మీరు యెరూషలేములో, యూదయ సమరయ దేశాల్లో, ప్రపంచమంతటా నాకు సాక్షులుగా ఉంటారు అన్నాడు.



## ఇంటి పని

మీరు యేసును ఎలా నమ్ముకున్నారో, ఆయనను గూర్చి మీకెవరు చెప్పారో అనే విషయాలను మీ తరగతికి చెప్పండి. మీరు యేసును గూర్చి ప్రకటించేవారైతే, మీరు పాస్టరు అవుతారా, సువార్తికులవుతారా, లేక ఇతర ఏ పరిచర్యయైన చేయండి.


# 13 నేను కూడా అలా కాగలనా?

పరిశుద్ధ గ్రంథములో నుండి కథ: పేతురు రక్షణను గూర్చి ప్రకటించాడు  అపొ.కార్య.2 2:14, 36-40

## ఇంటి పని

మీరు ఈ మధ్య కాలములో ఎవరితోనైనా అబద్ధం చెప్పినట్లయితే, ఆ వ్యక్తిని కలిసి, క్షమాపణలను అడగండి.


చిత్రముకు రంగులు నింపండి



## కంఠత వాక్యము

యోహాను 3:16 " "దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. అందుకే ఆయన తన ఏకైక కుమారుణ్ణి ఈ లోకానికి ఇచ్చాడు. తద్వారా ఆయనలో విశ్వాసం ఉంచే ప్రతి వాడూ నశించకుండా నిత్యజీవం పొందుతాడు.


# అధిక వినోద ఆటలు!




టైం మెషిన్



రోబో కుక్క





# ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.



ఎఫెసీ పత్రిక 4:32 "హృదయంలో కరుణ కలిగి ఒకడిపై మరొకడు దయ చూపించండి. దేవుడు మిమ్మల్ని ఏ విధంగా క్రీస్తులో క్షమించాడో ఆ విధంగానే మీరు కూడా ఇతరులను క్షమించండి."

Time Machine 2
Easy English

11211

www.ChildrenAreImportant.com
pedidos@losninoscuentan.com
México: 01-800-839-1009 01-592-924-9041

పిల్లలే ప్రముఖులు